జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 17 | మార్చి | 2025 ◆ పేజీలు : 4

## రామయ్యను దర్శించుకున్న సిటీ సివిల్ కోర్టు జడ్జి



**భద్రాచలం, మార్చి 16 (ప్రజా జ్యోతి):** భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారిని తెలంగాణ ఎండోమెంట్ ట్రిబ్యునల్ చైర్మన్, హైదరాబాద్ సిటీ సివిల్ కోర్ట్ చీఫ్ జడ్జి మండా వెంకటేశ్వరరావు ఆదివారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అర్చకులు, అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం ధ్వజస్తంభం, గర్భగుడిలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు పూజల అనంతరం

మిగతా 2 లో...





# కాంగ్రెస్... @ అభివృద్ధి

- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు
- నియోజకవర్గానికి 3500 ఇండ్లు
- విద్య, వైద్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- అసత్య ఆరోపణలు మానుకోవాలి
- ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- మంత్రి పొంగులేటి.

**ఇల్లందు, మార్చి 16, ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే అభివృద్ధికి కేరాఫ్ అని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం ఇల్లందు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లలో భాగంగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ముఖ్యంగా ప్రజాసంక్షేమమే ప్రభుత్వ చేయమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక బీఆర్ఎస్ ఆరోపణలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో హామీల పేరుతో ప్రజలను మోసం చేశారే తప్ప ఏ ఒక్క అభివృద్ధి, సంక్షేమ

మిగతా 2 లో...

## ముసుగు... తీసేదెప్పుడు





- కోడ్ ముగిసినా... తొలగని ముసుగులు

**అశ్వారావుపేట, మార్చి 16, ప్రజా జ్యోతి:** ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసినా నియోజకవర్గ కేంద్రంలోని కొన్ని విగ్రహాలకు వేసిన ముసుగులు తొలగించలేదు. వివేకానంద కూడలి(రింగ్ రోడ్డు)లో ఉన్న దివంగత ముఖ్యమంత్రులు నందమూరి తారక రామారావు, వై ఎస్ రాజశేఖర రెడ్డిల విగ్రహాలకి వేసిన ముసుగులు నేటికీ తీయలేదు. రాష్ట్రంలో ఎన్నికలు జరిగిన మూడు ఎమ్మెల్సీ స్థానాల పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీఐ) ఎత్తివేసింది. పట్టణం లోని మాజీ ముఖ్యమంత్రులు ఎన్టీఆర్ , వైఎస్ఆర్ విగ్రహాలకు ఎన్నికల కోడ్ నియమాల వల్ల వేసిన ముసుగులను సంబంధిత అధికారులు తొలగించడంలో విఫలమయ్యారు. అధికారులు తక్షణమే స్పందించి ఎన్టీఆర్, వైఎస్ఆర్ విగ్రహాలకి వేసిన ముసుగులను తొలగించాలని, ప్రజాస్వామ్య దేశంలో మహనీయులపై ఉన్న విలువలు కాపాడాలని వారి అభిమానులు కోరుతున్నారు.

## విద్య వైద్యానికే తన మొదటి ప్రాధాన్యత

- కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు
- ఐదు అదనపు డయాలసిస్ బెడ్లను ను ప్రారంభించిన ఎమ్మెల్యే
- రోగులతో వైద్యులు వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలలి
- పాల్వంచ ప్రభుత్వ ఆసుపత్రి ఆధునీకరణ పనులు త్వరలో ప్రారంభిస్తాం.



**కొత్తగూడెం కలెక్టరేట్ మార్చి 16 ప్రజాజ్యోతి:** విద్య వైద్యంకె తన మొదటి ప్రాధాన్యత ఉంటుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐదు అదనపు డయాలసిస్ బెడ్స్ ను కొత్తగూడెం

మిగతా 2 లో...

# రామయ్యను దర్శించుకున్న సిటీ సివిల్ కోర్టు జడ్జి

(మొదటి పేజీ తరువాయి...)

తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయంలోని ఉప ఆలయాలు లక్ష్మీతాయారు అభయాంజనేయస్వామివార్లను దర్శించి పూజలు చేశారు. ఆలయ విశిష్టతను అర్చకులు ఆయనకు వివరించారు.

## రామయ్యకు ముత్యాలు వితరణ

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామికి నిర్వహించే శ్రీరామనవమి వేడుకకు సంబంధించి రూ 13వేల విలువైన 500గ్రాముల ముత్యాలను ఆలయ ఈవో రమాదేవికి అందజేశారు. ఈకార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు.

# విద్య వైద్యానికే తన మొదటి ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి...)

శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 10బెడ్లతో కొత్తగూడెంలో, ఐదు బెడ్లతో పాల్వంచలో ఉన్న రోగుల సంఖ్యకు అనుగుణంగా మిషన్లు అందుబాటులో లేకపోవడంతో అత్యవసర డయాలసిస్ రోగులు ఇల్లందు, భద్రాచలం తోపాటు ఇతర ప్రాంతాలకు వెళుతూ ఆర్థికంగా ఇబ్బందులు గురి అవుతుండటంతోపాటు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. కొందరు ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించి పెద్దమొత్తంలో నష్టపోతున్నారనీ నా దృష్టికి వచ్చిన వెంటనే వైద్యశాఖ మంత్రి, అధికారులతో మాట్లాడి ప్రతిపాదనలు పంపి 40లక్షల రూపాయలతో యూనిట్ ప్రారంభించామని, ఇప్పుడు అదనంగా పాల్వంచలో ఐదు కొత్తగూడెంలో ఐదు బెడ్లు ప్రారంభంతో ఈ ప్రాంత రోగుల బాధలు తీరుతాయిని అన్నారు. నియోజవర్గానికి అదనంగా మరో ఐదు బెడ్లు రానున్నాయని, రాష్ట్రవ్యాప్తంగా ఏ నియోజకవర్గంలో కూడా ఇన్ని డయాలసిస్ బెడ్లున్న నియోజకవర్గం లేదని తెలిపారు. రూ: 79లక్షలతో ఆసుపత్రి ఆధునీకరణ పనులు కోసం ప్రతిపాదనను పంపగా పరిపాలన అనుమతులు వచ్చాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. విద్య, వైద్యంకు తన మొదటి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. వివిధ వ్యాధులతో ఆసుపత్రికి వచ్చే రోగులతో వైద్యులు వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సరైన వైద్యం అందించి వారి ప్రాణాలను కాపాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, డి సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు, మన్యం వెంకన్న, జకరయ్య, నరహరి నాగేశ్వరరావు, వైఎస్ గిరి, బీవీ సత్యనారాయణ, రెహమాన్, కరీం, లాల్ పాషా, ఆదినారాయణ, హాస్పటల్ సూపరిండెంట్, ఆర్ ఎం ఓ ఆరోగ్యశ్రీ అధికారులు, డయాలసిస్ అధికారులు, విద్యుత్, రెవెన్యూ శాఖల అధికారులు, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్సు కేటాయించాలని మంత్రికి వినతి



ఇల్లందు, మార్చి 16, ప్రజాజ్యోతి: దశాబ్దాల చరిత్ర కలిగిన ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు అంబులెన్స్ ను కేటాయించాలని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోచికొండ శ్రీదేవి ఆదివారం రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. గత కొన్ని ఏళ్ల నుంచి ప్రభుత్వ వైద్యశాలకు అంబులెన్స్ లేక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ముఖ్యంగా మెరుగైన వైద్యం కోసం రోగులను ఖమ్మం, కొత్తగూడెం పంపించే క్రమంలో అంబులెన్స్ లేక కాలయాపన జరిగి కొంతమంది ప్రాణాపాయ స్థితిలోకి వెళ్లారని గుర్తు చేశారు. త్వరలోనే ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు అంబులెన్స్ సౌకర్యం కల్పిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు శ్రీదేవి తెలిపారు.

# కాంగ్రెస్ @ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి...)



పథకాలు ప్రజల దరిచేరలేదని విమర్శించారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో పడవేసిన ఘనత ఒక్క బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వ అప్పుల వల్ల తమ ప్రభుత్వం అనేక ఇబ్బందులు పడుతూ అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ప్రాజెక్టుల పేరుతో రూ. లక్షల కోట్ల ప్రజాధనాన్ని గత ప్రభుత్వం దుర్వినియోగం చేసిందని విమర్శించారు. పేదలలో బహు పేద వాళ్లకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్నా కానీ రాబోయే కాలంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్లను కట్టి తీరుతామన్నారు. పేదవాడికి అండగా ఉండేలా ఈ ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని స్పష్టం చేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలల స్థాపనకు 58 నియోజకవర్గాలలో రూ. 11,600 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పేదవాడి కష్టాలను విస్మరించిందని, ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా పాలన ప్రభుత్వంలో అన్ని వర్గాలకు సమ న్యాయం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇల్లందు మండలంలోని పూబెల్లి గ్రామంలో మంజూరైన 83 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించి భూమి పూజ నిర్వహించామని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున మొదట విడతగా 58 నియోజకవర్గాలకు ఇందిరమ్మ ఇండ్లను అందించడం జరుగుతుందని, దాంట్లో భాగంగా ఇల్లందు నియోజకవర్గ పూబెల్లి గ్రామం నందు శంకుస్థాపన చేసి సుమారు 83 ఇళ్లను పైలెట్ ప్రాజెక్టు కింద అందించడం సంతోషకరమన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు పెట్టిన వెనకడుగు వేయకుండా ఇచ్చిన మాట నిలబెట్టుకుని రాబోయే కాలంలో 20 లక్షల ఇందిరమ్మ ఇల్లులు కట్టే విధంగా చిత్తశుద్ధితో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. అదేవిదంగా సుమారుగా రూ. 37.52 కోట్లతో నిర్మించనున్న వంద పడకల ప్రభుత్వ వైద్యశాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాలు పేదవాడి కష్టాలను విస్మరించాయని, ఈ ఇందిరమ్మ ప్రభుత్వంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పన, గిరిజన, బిసి, రైతుల అభివృద్ధి, పేదవాడికి చేసే సహాయంలో వెనకడుగు వేయకుండా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. దేశ చరిత్రలోనే ఏ రాష్ట్రం చేయని విధంగా ప్రతి నియోజకవర్గానికి రూ. 200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మించనున్నట్లు తెలిపారు. మండలంలో ఆర్ అండ్ బి రోడ్డు నుండి బోయి తండా వరకు రూ. 1.50 కోట్లు, రొంపేడు చెక్ పోస్ట్ నుండి మిట్ట పల్లి వరకు రూ. 3 కోట్లు, ఆర్ అండ్ బి రోడ్డు నుండి మామిడి గుండాల వరకు రూ. 4.46 కోట్లతో బీటు రోడ్లు, ప్రత్యేక మరమత్తు పనులను శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, డిసిహెచ్ఎస్ డా. రవిబాబు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, కొత్తగూడెం ఆర్డీఓ మధు, ఇల్లందు డిఎస్పీ ఎన్. చంద్రభాను, వైద్యులు డా. హర్షవర్ధన్, డా. రాం నివాస్, డా. బన్నీ, డా. కనకరాజు, ఇల్లందు, టేకులపల్లి సీఐలు బత్తుల సత్యనారాయణ, తాటి పాముల సురేష్, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, దొడ్డ డానియల్, పులి సైదులు, చిల్లా శ్రీనివాస్, గోచికొండ సత్యనారాయణ, గోచికొండ శ్రీదేవి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయానికి పుస్తకాల వితరణ




ఇల్లందు, మార్చి 16, ప్రజాజ్యోతి: పట్టణంలోని గాంధీ చౌక్ లో గల హిందూ వర్తక గ్రంథాలయానికి యంగ్ ఇండియా యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సిలివేరి ఉమా శంకర్ ఆదివారం రూ. 5వేల పుస్తకాలు, ప్యాడ్స్, మిర్రర్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధ్యక్షులు మురళి బుతాడా, సెక్రటరీ జుగల్ కిషోర్ ఖండేల్వాల్, పాఠకులు విజల్, సాయి, సురేష్, దాసు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పొట్టి శ్రీరాములు 124 జయంతి



ఇల్లెందు, మార్చి 16, ప్రజాజ్యోతి: ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక 18వ వార్డులో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి వేడుకలను మహాసభ పట్టణ, మండల అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర సాధన కొరకు ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ప్రాణత్యాగం చేసిన మహనీయులు పొట్టి శ్రీరాములను అని అన్నారు. భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు ఎంతగానో కృషి చేశారని పేర్కొన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణకు జీవితాంతం కృషి చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్య వైశ్య యువజన సంఘం అధ్యక్షుడు అను, గందే సురేష్, సైపా రాజశేఖర్, పుల్లూరు సతీష్, రామిడి శంకర్, నాగరాజు, సత్యేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి కో-ఆర్డినేటర్ గా ఖాజా గౌస్



ఇల్లందు, మార్చి 16, ప్రజాజ్యోతి: ఏఐసిసి అనుబంధ కిసాన్ ఖేత్ విభాగానికి నేషనల్ కో–ఆర్డినేటర్ గా ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ ను ఆ విభాగ జాతీయ చైర్మన్ సుపాల్ సింగ్ ఖైరా నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఇల్లందుకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఖాజా గౌస్ మోహినుద్దీన్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏఐసిసి అనుబంధ కిసాన్ ఖేత్ విభాగానికి నేషనల్ కో–ఆర్డినేటర్ గా నియమించడం సంతోషకరమన్నారు. తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన ఏఐసీసీ అగ్ర నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఏఐసిసి నాయకుడు కొప్పుల రాజు, టిపిసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, డిసిసి అధ్యక్షుడు పోదెం వీరయ్య లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ, రానున్న రోజుల్లో దేశంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని స్పష్టం చేశారు. అదేవిధంగా పూర్తిగా గిరిజన ప్రాంతమైన ఇల్లందుకు ఏఐసిసి స్థాయిలో బాధ్యతలు రావడం తనకు సంతోషంగా ఉందన్నారు.

# ఎస్సీ వర్గీకరణ చట్టబద్ధత ప్రయత్నం విరమించుకోవాలి

- వర్గీకరణ వల్ల షెడ్యూల్ కులాల మనుగడకే ముప్పు
- ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతానికి పెంచాలి
- ఎస్సీ వర్గీకరణను అశాస్త్రీయంగా చేస్తే సహించం
- జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్.



**ఇల్లందు, మార్చి 16, ( ప్రజా జ్యోతి ):** రాష్ట్రప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను చట్టబద్ధత చేయాలనే ప్రయత్నం మానుకోవాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ మేరకు ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఇల్లందు మండల కేంద్రంలో జాతీయ మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణ మూర్తి అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయడం అశాస్త్రీయమని,దీనిపై పాలకులు, పార్టీలు రాజకీయం చేయడం మానుకోవాలని హితవు పలికారు.వర్గీకరణ వల్ల షెడ్యూల్ కులాల మనగడకే ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ వర్గీకరణను చట్టబద్ధత చేయాలనే పాలకుల ప్రయత్నం ఉపసంహరించుకొని, ఎస్సీలకు 18 శాతం రిజర్వేషన్ పెంచేలా ప్రయత్నాలు ప్రారంభించాలని ప్రభుత్వానికి సూచించారు. రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్రలో భాగంగానే వర్గీకరణ మార్గం సులువు కానున్నదని అన్నారు.వర్గీకరణ పై అసెంబ్లీలో చట్టబద్ధత చేయాలని ప్రయత్నిస్తే ప్రజా కోర్టులో ఓటుతో బుద్ధి చెబుతామని హెచ్చరించారు.పాలకులు అత్యుత్సాహంతో ఎస్సీ వర్గీకరణను అసెంబ్లీలో చట్టం చేస్తే రాష్ట్రవ్యాప్తంగా మాలమహానాడు కార్యకర్తలు ప్రత్యక్ష పోరాటాలకు, న్యాయ పోరాటాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇల్లందు మండల కేంద్రానికి చెందిన మాల మహానాడు నాయకుడు బేతమల్ల రవితేజ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడం, అతని దశదినకర్మ నేడు జరగనున్నడంతో మాల మహానాడు నాయకులు మానవతా దృక్పథంతో చలించి వితరణ చేసిన 50 కేజీల బియ్యం, కిరాణా సరుకులను రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసుమల్ల సుందర్రావు, జిల్లా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఏడెల్లి గణపతి, జిల్లా ఉపాధ్యక్షులు పల్లంటి రమేష్,జిల్లా మహిళా కార్యదర్శి మద్దెటి జయ, పాల్వంచ పట్టణ అధ్యక్షులు ధారా చిరంజీవి,ఇల్లందు నియోజకవర్గ సీనియర్ నాయకులు కాలే పుల్లయ్య, జ్ఞాన సుందరం, వేమూరి సాల్మన్ రాజు,సందా ప్రవీణ్ కుమార్, గుర్రం బిక్షపతి, చెలిమెల బాబురావు, మలిపెద్ది కమలాకర్, చెన్నుమల్ల రామకృష్ణ,జిల్లా నాయకులు శనగ ప్రభాకర్, జీవి రత్నం తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సల్లూరి పుల్లయ్యకు నివాళులు



**టేకులపల్లి, మార్చి 16,ప్రజాజ్యోతి:** మండలంలోని బోడు గ్రామానికి చెందిన బిఎస్ఎన్ఎల్ డిపార్ట్మెంట్ రిటైర్మెంట్ ఉద్యోగి సల్లూరి పుల్లయ్య దశదిన కార్యక్రమానికి ఆదివారం కుమ్మరి సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెల ఉషారాణి న్యాయవాది రాష్ట్ర నాయకులు మల్లెల రామనాథం, పిఏసిఎస్ ఛైర్మన్ లక్కినేని సురేందర్ రావులు హాజరై వారి చిత్రపటానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించినారు.వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లా కుమ్మరి సంఘం మహిళా అధ్యక్షురాలు ఆమెడ రేణుక ,ఆమెడ నాగభూషణం , బ్రహ్మం, రేణిగుంట్ల రవిచంద్ర, మల్లెల లక్ష్మీపతి, టేకులపల్లి మండలం కుమ్మరి సంఘం అధ్యక్షులు పొరల రామ నరసయ్య, కార్యదర్శి అలవల శ్రీను, పొరల వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, బోడు గ్రామ సభ్యులు గంగాధర్ శ్రీనివాసరావు, బొడ్డుపల్లి నరసింహారావు, సిలువేరు మంగమ్మ పాల్గొన్నారు.

# బ్రిలియంట్ లో జరిగిన GK టాలెంట్ టెస్ట్ కి అనూహ్య స్పందన



**బూర్గంపహాడ్ మార్చి 16 (ప్రజా జ్యోతి ):** బూర్గంపాడు మండలం పరిధిలోని సారపాక లో గల బ్రిలియంట్ హై స్కూల్ నందు ఆదివారం నిర్వహించిన మండల స్థాయి జనరల్ నాలెడ్జ్ టాలెంట్ టెస్ట్ కు అనూహ్య స్పందన లభించింది.కాగా మండలంలోని వివిధ పాఠశాలల నుండి 3వ తరగతి నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.ఈ సందర్భంగా బ్రిలియంట్ స్కూలు &కాలేజ్ ఛైర్మన్ డాక్టర్.బివిఆర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ వారిలో ఉన్న ప్రతిభను వెలికితీసి వారిని ప్రోత్సహించేందుకు ఈ టాలెంట్ టెస్ట్ నిర్వహించామన్నారు. జరగబోయే పోటీ పరీక్షలు విద్యార్థులకు మాథ్స్,సైన్స్ సబ్జెక్టులో ప్రతిభ కనబరిచేలా ఈ పరీక్ష ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాన్ని చేరుకోవాలని తమ పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు. ఈ టాలెంట్ టెస్ట్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను బ్రిలియంట్ స్కూల్ డే రోజున ప్రముఖుల చేతుల మీదుగా ప్రధానం చేయబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు కరాటే ఎంతో దోహదపడుతుంది

- దిగ్విజయంగా ముగిసిన రెండు రాష్ట్రాల కరాటే ఛాంపియన్ షిప్ పోటీలు
- ముగింపు వేడుకల్లో జిల్లా కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు.



**కొత్తగూడెం మార్చి 16 ప్రజా జ్యోతి:** సామర్థ్యంలో ఆడపిల్లలకు అత్యంత అవసరం గా మారిన కరాట వారి ఆత్మ రక్షణకు ఎంతో దోహత పడుతుందని కరాట నేర్చుకున్న వారిలో మనోధైర్యం ఎక్కువగా పెరుగుతుందని. కాంగ్రెస్ జిల్లా నాయకులు నాగ సీతారాములు తెలిపారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉర్దూగర్ వేదికగా నిర్వహించిన రెండు రాష్ట్రాల కరాటే ఛాంపియన్షిప్ పోటీలు ఆదివారం అత్యంత ఘనంగా ముగిశాయి. ముగింపు వేడుకల్లో పాల్గొన్న సీనియర్ కాంగ్రెస్ నేత నాగ సీతారాములు మాట్లాడుతూ గ్రామీణ క్రీడలో భాగంగా కరాటే న్ని కూడా అదే స్థాయిలో నిలిపేందుకు టైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈ.. మొగిలి ఆధ్వర్యంలో 15వ సారి రెండు రాష్ట్రాల కరాట పోటీలు సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొనడం ఎంతో శుభ పరిమాణం అని అన్నారు. దూర ప్రాంతానికి వచ్చిన క్రీడాకారులకు ఉచిత భోజన సదుపాయాన్ని కలగజేయటమే కాకుండా ఎలాంటి ఇబ్బంది జరగకుండా మౌలిక సదుపాయాలను సమకూర్చటం ఆనందం ఇచ్చిందన్నారు. రెండు రాష్ట్రాల నుంచి సుమారు 600 మంది క్రీడాకారులు పాల్గొని ఈ పోటీలను దిగ్విజయం చేయడం తెలంగాణ రాష్ట్రానికి వన్నెతెచ్చిందన్నారు. దూర ప్రాంతాల నుంచి క్రీడాకారులను తీసుకొచ్చేందుకు సంబంధిత కరాటే మాస్టర్లు తీసుకున్న చొరవ ఎంతో అభినందనీయమని అన్నారు. రెండు రాష్ట్రాల స్థాయి కరాట పోటీలు నిర్వహణకు కొత్తగూడెంలోని ప్రముఖులు సంపూర్ణ సహకారం అందించడం పేరు పేరున మొగిలి ధన్యవాదాలు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు సర్టిఫికెట్లతో పాటు వ్యక్తిగత మెమొంట్స్ మెడల్స్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో టైక్వాండో జిల్లా అధ్యక్షులు నిట్ట ప్రసాద్, ప్రముఖ నాయకుడు కనుకుంట్ల శ్రీనివాస్ కనుకుంట్ల కుమార్ మాజీ కౌన్సిలర్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ యుగంధర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, పనికిల సుదర్శన్, రాజేష్, జగన్ మరియమ్మ ,సారంగపాణి ,ప్రసాద్, రచ్చ శ్రీనివాస్, నరసింహారావు, సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు సీమకుర్తి రామకృష్ణ మాధ మాధురి భానుచందర్, బానోత్ రామకోటి, ఇనగాల జ్యోతిర్మయి, సాయి, శివ ,సిద్దు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# నోటిఫికేషన్ లను రద్దు చేయాలి



**ఇల్లందు, మార్చి 16, ప్రజాజ్యోతి:** ఔట్ సోర్సింగ్ లో నియమించే అధికారుల భర్తీ నోటిఫికేషన్ లను రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఇల్లందు బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్ డిమాండ్ చేశారు.ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కంపెనీలో పని చేసే అనుభవం ఉన్న అధికారులకు సిఎంఓ, సిఎస్ఓ లుగా ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. సింగరేణిలో కాంట్రాక్టు పద్ధతిలో ముఖ్యమైన అధికారుల పోస్టులను భర్తీ చేయుటకు యాజమాన్యం జారీ చేసిన నోటిఫికేషన్ లను అధికారులు, కార్మికులు, యూనియన్ లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయని, ఇట్టి విషయంలో గుర్తింపు సంఘం ఏఐటియుసి కూడా వ్యతిరేకిస్తుందని తెలిపారు. సింగరేణిలో కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు వైద్య సౌకర్యం కల్పించడం కోసం ఏఐటియుసి పోరాడిందన్నారు. సింగరేణి వ్యాప్తంగా రీజియన్ లలో ఏరియా హాస్పిటల్ లను ఏర్పాటు చేయించడం జరిగిందని, వీటన్నింటికి కార్పొరేట్ లెవెల్ లో ఒక చీఫ్ మెడికల్ ఆఫీసర్ ను ఏర్పాటు చేసి అజమాయిషీ చేయడం కొన్ని సంవత్సరాలుగా జరుగుతున్న విషయమని తెలిపారు. సింగరేణిలో ఎన్నో ఏండ్లుగా అమలవుతున్న పాత విధానాన్ని ఏక పక్షంగా రద్దు చేసి, వైద్య విభాగం ప్రైవేట్ వాళ్లకి ఇవ్వడం వల్ల సంస్థకు, కార్మికులకు తీవ్ర అన్యాయం చేసినట్టు అవుతుందన్నారు. సింగరేణిలో ఇప్పటికే సెక్యూరిటీ సిబ్బంది అనేక చోట్ల అవుట్సోర్సింగ్ లో తీసుకొచ్చారని, ఇప్పుడు సెక్యూరిటీ ఆఫీసర్ నియామకాన్ని కూడా కాంట్రాక్టు పద్ధతిలో తీసుకోవడం వల్ల, సంస్థకు నష్టాలు కలిగించే విధంగా యాజమాన్యం వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. యాజమాన్యం ఇట్టి నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఎస్ఐను సన్మానించిన ఎమ్మెల్యే



**ఇల్లందు, మార్చి 16, ప్రజా జ్యోతి:** ఇటీవల వెలువడిన గ్రూప్ 1 లో ర్యాంకు సాధించిన ఇల్లందు ఎస్ఐ సందీప్ కుమార్ ను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్ఐ సూర్య, కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, మండల రాము, చిల్లా శ్రీనివాస్, ఉల్లింగ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జీవధ్వజ శిఖరయంత్ర విగ్రహం ప్రతిష్ట



**టేకులపల్లి, మార్చి 16,ప్రజాజ్యోతి:** మండలం లోని శాంతి నగర్ గ్రామం లోని శ్రీ కోదండ రామాలయంలో జీవ ధ్వజ శిఖరయంత్ర విగ్రహం ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్ పాల్గొని ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బానోత్ రవి, చేతుల భద్రయ్య, నాగేందర్, మల్లన్న, చేతుల నాగేశ్వరావు,నాగార్జున, రమేష్, వెంకన్న, చిమాట రాంబాబు,రాకేష్,వేణు వాసు, సుధీప్, గ్రామస్థులు పాల్గొన్నారు.

